విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 17, జనవరి 2024 4 పేజీలు

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి సమస్యలపై వినతిపత్రం ఇచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర-నెల్లూరు : జిల్లా వైసీపీ ఎంపీ అభ్యర్థి, జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని పలువురు అంగన్వాడీ కార్యకర్తలు మాగుంట లేఅవుట్‌లోని ఆయన ఇంట్లో కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తెచ్చారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందించారు. ఈ విషయాలపై సానుకూలంగా స్పందించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. అంగన్‌వాడీల డిమాండ్లను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళతామని చెప్పారు. దాంతో అంగన్‌వాడీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దాదాపు 50 మంది అంగన్వాడీ కార్యకర్తలు, పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఎద్దుల బండ లాగుడు పోటీలు

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి మండలంలోని బ్రాహ్మణ కాక గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎద్దుల బండ లాగుడు పోటీలు సోమవారం జరిగాయి. ఏడు సంవత్సరాలుగా ఈ పోటీలను గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. కడప జిల్లా మైదుకూరు వాసి వెంకటేష్ యాదవ్ కు చెందిన ఎద్దులు ఈ పోటీలలో మొదటి విజేతగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ సిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి హాజరు అయ్యారు.మొదటి బహుమతి 50వేల రూపాయలు, రెండవ స్థానంలో నిలిచిన ఎద్దులకు 40 వేలు, మూడవ స్థానంలో నిలిచిన ఎద్దులకు 30వేలు, నాలుగవ స్థానంలో నిలిచిన ఎద్దులకు 20 వేలు, ఐదవ స్థానంలో నిలిచిన ఎద్దులకు 15వేల రూపాయల బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ కాక గ్రామంలో యువత సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం ఎద్దుల బండ లాగుడు పోటీలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నా రన్నారు. వారిని ఆయన అభినందించారు.

కోలాహలంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: తెలుగుదేశం పార్టీ నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా మహిళలు పాల్గొన్నారు. వెంకటాచలం మండలం అనికేపల్లి పంచాయతీ రామాపురం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్,స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం ముగ్గుల పోటీలలో రామాపురం మహిళలు పెద్ద ఎత్తున పోటాపోటీగా పాల్గొన్నారు. వేసిన ముగ్గులను సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి సోమిరెడ్డి శృతి రెడ్డి పరిశీలించారు. తొలుత ఆమె ఆంజనేయ స్వామి గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో మొదటి మూడు స్థానాలలో నిలిచిన వారికి నగదు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ చీరలు అందజేశారు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమిరెడ్డి శృతి రెడ్డి చిన్నారులతో కలిసి గాలిపటాలు ఎగురవేసి మహిళలు, స్థానికులను ఆత్మీయంగా పలకరించారు. గొలగమూడి సమీపంలో ఉన్న విశాలాక్షి వృద్ధాశ్రమంలో వృద్ధులకు సోమిరెడ్డి శృతి రెడ్డి పండ్లు పంపిణీ చేశారు.

జిల్లా బీసీ సంక్షేమ సంఘంక్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపి బీదా మస్తాన్ రావు

రాజ్యసభ సభ్యులు బీసీ నేత, బీదా మస్తాన్ రావు చేతుల మీదుగా నెల్లూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది లిబీదా మస్తాన్ రావు బీసీ నాయకులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో బీసీ కులాలకు చెందిన సీనియర్ నాయకులు దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్ ,రాష్ట్ర బీసీ సంఘం నాయకులు నాశిన భాస్కర్ గౌడ్ ,జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పలమాల శ్రీహరి రావు జిల్లా యువత అధ్యక్షులు కిరణ్ కుమార్ ,బీసీ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు సుంకు వెంకటేశ్వర్లు ,చేనేత కార్మిక సంఘం నాయకులు సోమ గోపాల్ , నెల్లూరు టౌన్ అధ్యక్షులు వాసు ,జిల్లా గౌడ్ సంఘం నాయకులు మన్నెం రాము గౌడ్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.



షర్మిల నియామకంతో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం ఖాయం :చేవూరు దేవకుమార్

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీనిఅధికారంలోకి తీసుకువచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి పార్టీ పూర్వవైభవానికి అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించబడిన వైఎస్ షర్మిల నియామకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్గా హృదయపూర్వకంగా స్వాగతిస్తున్న చేవురు.దేవకుమార్ రెడ్డి.సామాన్యుడిని ఉన్నత స్థాయిలో గౌరవించడం అలాగే దూరదృష్టితో రాష్ట్ర దేశ ప్రజల భవిష్యును దృష్టిలో వుంచుకొని ప్రతీ ఒక్కరు హర్షిం చదగ్గ నిర్ణయాలను తీసుకొని చారిత్రాత్మక ఆసక్తికర రాజకీయాలను చేయడంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి సరిపోటి కలిగిన రాజకీయ పార్టీలు దేశంలో రాష్ట్రంలో ఖచ్చితంగా లేవని స్పష్టం చేసిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్యలను చేపట్టిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో బలోపేతం చేసేందుకు యెనలేని సేవలను అందించినందుకు అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సి.డబ్ల్యూ.సి స్థాయిలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నిక చేసినందుకు జాతీయఅధ్యక్షులుమల్లికార్జునఖర్గే గకి,రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ చేవూరు.దేవకుమార్ రెడ్డినూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన వై.ఎస్.షర్మిల కూడా ప్రస్తుత రాజకీయ పార్టీలు ప్రజల్ని చిన్నాభిన్నం చేస్తున్న తీరును రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యే రీతిలో బహిర్గంచేసి మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రదివంగత ముఖ్యమంత్రివైఎస్ రాజశేఖర రెడ్డి బిడ్డగా ప్రతీ ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీకి విశిష్ట కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణకమిటీఛైర్మన్ చేవూరుదేవకుమార్ రెడ్డి కోరారు.

బాలాజీ నగర్ ముగ్గుల పోటీలకు విశేష స్పందన

విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గత 18 ఏళ్లుగా షమీమ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం ప్రజలంతా ఐక మత్యంగా అన్నీరకాల పండుగనుజరుపు కోవాలనినారాయణ పిలుపు నిచ్చారు. తెలుగు సాంప్రదా యాలకు ప్రతీక అయిన సం క్రాంతి పండుగను కులమతాల కతీతంగా నిర్వహించుకోవడం అభినందనీయమని పొంగూరు నారాయణ అన్నారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా కనుమ పండుగ రోజు నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్ బాలాజీనగర్ మసీద్ సెంటర్ వద్ద టిడిపి సీనియర్ మహిళా నేత షమీమ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ, బహుమతుల అందజేత కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి పొంగూరు నారాయణకు స్థానిక ప్రజలు, టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివా సులురెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ కార్పొరేటర్ ఆనం రంగమయూర్ రెడ్డి, స్థానిక డివిజన్ నాయకులతో కలిసి మహిళల ముగ్గులను ఆయన వీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలకు బహుమతులు అంద జేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గత 18 సంవత్సరాల నుంచి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్న టిడిపి సీనియర్ మహిళా నేత షమీమ్‌ను అభినందించారు. కులమతాలకతీతంగా ఈ ప్రాంతంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించుకుంటున్న స్థానికులను కొనియాడారు. అన్ని పండుగను ఇలాగే ఐకమత్యంగా చేసుకోవాలని సూచించారు. రైతులకు ముఖ్యమైన పండుగ కనుమ అన్నారు. రైతుల ఇంటా కాంతులను నింపే పండుగ కనుమ అని చెప్పారు. అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ కార్పొరేటర్ ఆనం రంగమయూర్ రెడ్డి, డివిజన్ టీడీపీ నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో 15 డివిజన్ అధ్యక్షుడు కేపీ చౌదరి, ఇన్చార్జి కమ్మ కళ్యాణి, మాజీ కార్పొరేటర్ అంచూరు శ్రీనివాసులు, జానకి, యూనిట్ ఇంచార్జ్ బషీర్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి విశాలాంధ్ర - 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం ముసునూరులోని ఆయన నివాసంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. తెలుగు పత్రికా రంగంలో 72 ఏళ్లుగా కొనసాగుతున్న తెలుగు పత్రిక అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు, కార్మిక, కర్షకుల కష్టాలను నిరంతరం వెలుగులోనికి తీసుకొని వస్తూ, ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యాన్ని, సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మొగలి కల్లయ్య, ఆత్మకూరు నాగరాజు, ద్రోణాదుల వెంకట్రావు, సన్నిగంటి భాస్కర్, గుండ్లపల్లి మురళి, తదితరులు పాల్గొన్నారు.

విందు రాజకీయాలతో కాక పుట్టిస్తున్న టిడిపి.?.స్తబ్దుగా వైసిపి..?

విశాలాంధ్ర- వరికుంటపాడు:మండలం లో ఎన్నికలు దగ్గర పడే కొలది రాజ కీయాలు విశ్లేషకులకు కూడా అంచనా లందకుండా రోజుకు ఒకరకంగా మలు పులు తిరుగుతున్నవి. ఈమధ్య జరిగిన పోలేరమ్మ పొంగళ్ళు కావచ్చు, రెండు రోజుల కింద నిమ్మ తోటలో ఒక నాయకుని ఆధ్వర్యంలో జరిగిన విందు కావచ్చు మరో వారంలో ఒక యువనేత ఇచ్చే విందు కావచ్చు మొత్తానికి వరికుంటపాడు మండలంలో తెలుగుదేశం పార్టీకి నూతన ఉత్తేజం వచ్చినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆధి పత్యపోరులో వర్గ విభేదాలతో రోజు రోజుకి వైసిపి కేడర్ నిస్తేజంగా కనిపిస్తుంది. రానున్న రోజుల్లో లోపాలను సరిదిద్దుకొని వైసిపి ముందు అడుగు వేస్తుందో లేక ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారవుతుందో వేచి చూడాలని ప్రజలు విశ్లేషిస్తున్నారు.

పేదలకు రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సంక్రాంతి పర్వదినం సందర్భంగా విశ్రాంత సీఐ ఇనకొల్లు మాలకొండయ్య పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రతి సంక్రాంతి రోజున పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందంమరి దేనిలో ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ ఏఎస్ఐ కోలా చంద్ర శేఖర్,ఆల్ ఇండియా వాసవి సత్రాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, లెక్చరర్ మలిశెట్టి రాజారావు పాల్గొన్నారు.

దద్దరిల్లిన స్నేహ యూత్ సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - కావలి : శ్రీ కలుగోళ శాంభవి దేవి సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా వెంకటేశ్వర దియేటర్ వద్ద స్నేహ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం రాత్రి పాల్గొన్నారు. స్నేహ యూత్ ఆహ్వాన కమిటీ వారు కావ్య క్రిష్ణారెడ్డి ని సాధారంగా ఆహ్వానించి గజ మాలతో ఘనంగా సత్కరించారు.. తమ అభిమాన నాయకుడితో యువత సెల్ఫీ లు దిగుతూ సంబర పడ్డారు. తమ అభిమాన నాయకుడు క్రిష్ణారెడ్డిని తమ భుజాలపై మోసుకుంటూ తీసుకెళ్లారు. భారీగా కార్యక్రమం నిర్వహించిన స్నేహ యూత్ వారిని క్రిష్ణారెడ్డి అభినందించారు. వడ్డిపాలెం సెంటర్ లో నిర్వహించే కార్యక్రమాలు కావలి పట్టణంలోనే భారీగా నిర్వహించే కార్యక్రమాలని క్రిష్ణారెడ్డి కొనియాడారు. కావలి ప్రజల ఆనందం కోసం, సంతోషం కోసం, ఆహ్లాద పరచడం కోసం స్నేహ యూత్ పడే కష్టం వర్ణనాతీతం అని అన్నారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు.. కనుమ పండుగ నాడు పశుపక్షాదులను పూజించి పండుగ నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు.

సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న కావ్య కృష్ణారెడ్డి

పట్టణంలోని 18వ వార్డులో శానం కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో సోమవారం రాత్రి కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. క్రిష్ణారెడ్డి కి స్థానిక యువత శాలువాలు కప్పి, బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకమైన పాటతో డాన్స్ వేస్తూ క్రిష్ణారెడ్డి ని కీర్తిస్తూ అలరించారు. అనంతరం విచ్చేసిన స్థానిక ప్రజలను ఉద్దేశించి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఎంతో అన్యోన్యత తో తుఫాన్ నగర్ లో జీవిస్తున్నారని, ప్రశాంత వాతావరణంలో, సంక్రాంతి కి విచ్చేసిన అల్లుళ్లతో అందరూ సంక్రాంతి పండుగ చేసుకుంటున్నారని అన్నారు. భవిష్యత్ లో కావలి అభివృద్ధి లో మనందరం భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు. అందరికీ క్రిష్ణారెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్సాహంగా సంక్రాంతి -పెద్దలకు పూజలు, సాంబ్రాని సమర్పణ

విశాలాంధ్ర-ఆత్మకూరు:తెలుగువారి పెద్ద పండగా సంక్రాంతిని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. సంక్రాంతి రోజు మకరసంక్రమణ పుణ్యతిథి రోజు సూర్యుడు ఉత్తరాయణంలో ప్రవేశిస్తాడు. ఈ పుణ్యతిథి రోజు మృతి చెందిన తమ కుటుంబ పెద్దలను తలుచుకొని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేయడం, నివాళులు అర్పించడంతో పాటు వారి పేరిట పేదలకు బట్టలు అందజేయడం ఆనవాయితీ కావడంతో పలువురు బట్టలు అందజేశారు. పెద్దల పేరిట తర్పణాలు వదిలారు. పేద సాదలకు శక్తి మేరకు దానాలు చేశారు. కొందరు సామాధుల వద్దకు వెళ్లి పెద్దలకు పిండి వంటలు, నైవేధ్యాలు సమర్పించారు. సంక్రాంతిని పురస్కరించుకొని ఆలయాల్లో దర్శనాల కోసం సాయంత్రం వేళల్లో భక్తులు అధికంగా హాజరయ్యారు. జేఆర్పేటలోని లక్ష్మీ ఆండాల్ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కళ్యాణం నిర్వహించారు. కాగా మంగళవారం కనుమ పండగ కావడంతో రైతులు తమ ఇంట పశువులకు స్నానాలు చేయించి కొమ్ములకు రంగులు వేయడం, వాటికి పొంగళ్లు తినిపించారు. హరిదాసులకు శక్తి మేరకు వస్త్రాలతో పాటు పిండివంటలు అందజేశారు.

అక్కంపేటలో ఇంటింటా సంక్రాంతి శోభ

విశాలాంధ్ర-మనుబోలు: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మనుబోలు మం డలం అక్కంపేట గ్రామంలో సర్పంచ్ నారపరెడ్డి జాంబవతమ్మ, ఎన్.ఎస్. ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిరణ్ కుమార్ రెడ్డి" ఆధ్వర్యంలో "గ్రామీణ మహిళలకు ముగ్గులు పోటీలు గ్రామీణ మహిళల ప్రతిభను ప్రోత్సహించాలని ఉద్దేశంతో గ్రామంలో సోమవారం ఈ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో 70 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో ప్రతిభ చూపిన ముగ్గురు మహిళలకు మొదటి బహుమతి,ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి మరో ఐదు కన్సోలేషన్ బహుమ తులు అందజేశారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గ్రామ సర్పంచ్ జాంబవతమ్మ పేర్కొన్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి ముగ్గులు పోటీలు నిర్వహించటం సంతోషకరమని నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.ఈ సంబరాల్లో ఉప సర్పంచ్ పూండ్ల శ్రీహరి రెడ్డి, గ్రామ సచివాలయం కన్వీనర్, పాఠశాల చైర్మన్ అంబటి శ్రీనివాసులు రెడ్డి, పాఠశాల సెక్రటరీ పీ.షబ్బీర్, మనుబోలు పంచాయతీ సెక్రెటరీ వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కావలి కడప బస్సు కొనసాగించాలి

విశాలాంధ్ర-ఉదయగిరి : ఉదయగిరి మీదుగా నడుస్తున్న కావలి కడప బస్సు కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు గత కొన్నిళ్ళుగా కావలి డిపోకు కడప బస్సు వయా ఉదయగిరి మీదుగా ఉండేది ఇటీవల కావలి డిపో అధికారులు సర్వీసును దుత్తలూరు నందిపాడు మీదుగా కడపకు నడుపుతున్నారు ఉదయగిరి ప్రాంతం నుంచి ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ కడప ఎంబిబిఎస్ చదివే విద్యార్థిని విద్యార్థులు అధికంగా ఉన్నారు వారు నేరుగా వెళ్లే ఈ సర్వీస్ ఎంతగానో ఉపయోగకరంగా ఉండేది బస్సు అర్ధాంతంగా రద్దు చేయడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని విద్యార్థులు తల్లితండ్రులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి కావలి కడప సర్వీస్ ఉదయగిరి మీదుగా కొనసాగించాలని వారు కోరుతున్నారు.

అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి వేలాదిగా తరలిరండి: బొట్లా రామారావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం జోన్ 5 ఇంచార్జి, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్య క్షులు బొట్లా రామారావు.పిలుపు మేరకు టంగు టూరులోని ప్రైవేటు పంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లా డుతూ విజయవాడలో ఈ నెల 19 వ తేది మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ మహెూత్సవం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి అనికోరారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనా విధానానికి సంఘీభావం ప్రకటించాలి అని కోరారు.

పలు పూజా కార్యక్రమాల్లో కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : పాతూరులో పలు పూజా కార్యక్రమాల్లో కావలి తెలు గుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం రాత్రి పాల్గొన్నారు. పాతూ రు విచ్చేసిన ఆయనకు స్థానిక యువత, నాయకులు ఘన స్వాగతం పలికారు. కావలి పాత ఊరు లేతోటమ్మ గుడి వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. లేతోటమ్మ గుడి నుండి పాతూరు కృష్ణుడి గుడి వరకు గంగ పెట్టె, బొల్లావులు, వీర తాళ్ళతో వెళ్లి క్రిష్ణుడి గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం క్రిష్ణుడి గుడి నుండి పాతూరు పోలేరమ్మ గుడికి గంగ పెట్టె, బొల్లావులు, వీర తాళ్ళతో వెళ్లి పోలే రమ్మ అమ్మవారి గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. పూజరుల నుండి తీర్ధ ప్రసాదలను ఆయన స్వీకరించారు.

మొక్కలను నాటిన అభయశ్రీ ఫౌండేషన్ సభ్యులు

మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని కాపాడవచ్చు

అభయ శ్రీ ఫౌండేషన్ చైర్మన్ చంద్రా అబ్బయి నాయుడు

విశాలాంధ్ర-వరికుంటపాడు : మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని కాపాడవచ్చు అని అభయశ్రీ ఫౌండేషన్ చైర్మన్ చంద్ర అబ్బయి నాయుడు అన్నారు. వరికుంటపాడు మండల పరిధి లోని మహమ్మదాపురం పంచాయతీలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు సూచనల మేరకు చంద్రన్న హరిత హారం కార్యక్రమంలో భాగంగా అభయశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష మొక్కలను పెంచేందుకు శ్రీకారం చుట్టామని ట్రస్ట్ చైర్మన్ అబ్బయి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం పర్యావరణానికి మేలు చేస్తుందని చెట్లు కార్బన్డయాక్సైడ్ ను పిలిచి ఆక్సిజన్ ను వదులుతాయని అవి లేకుంటే భూమిపై జీవుల మనుగడ సాధ్యం కాదని కనుక ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. మొక్కలు స్వచ్ఛమైన గాలిని అందిస్తుందని వాహనాల ద్వారా ఫ్యాక్టరీల ద్వారా వచ్చేటువంటి వాయు కాలుష్యాన్ని మనం ఎక్కువగా మొక్కలు నాటితేనే వాటిని నియంత్రించవచ్చని తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఇంటిముందు రోడ్ల వెంబడి మొక్కలను నాటి పర్యావరణాన్ని వాయు కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలను నాటి వాటి ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, చంద్ర ప్రభాకర్, చంద్ర హరిబాబు, అంబటి శ్రీను, శాఖమూరి శ్రీనివాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి ..సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు

విశాలాంధ్ర-జలదంకి: కేశవరం పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కేశవరం హరిజన వాడలో మంగళవారం సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కేశవరం పంచాయతీ పరిధిలో పాల్గొన్నారనీ, హరిజనవాడలోని ప్రజల అభ్యర్థన మేరకు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణాధి రవి, మాజీ సర్పంచ్ లేటి సుధీర్, వార్డు మెంబర్లు చీమలదిన్నె మహేంద్ర, గుర్రాల చిన్న మాల కొండయ్య వాలంటీర్లు మహేంద్ర, బ్రహ్మనాయుడు గద్దగుంట రాకేష్ , జువ్వలదిన్నే మనోహర్, వైయస్సార్ సిపి నాయకులు ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఒంగోలు జాతి ఎడ్ల పందేలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని కాకుటూరు బస్టాండ్ వద్ద ఈరోజు నుంచి రెండు రోజులపాటు ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నారు. 16వ తేదీ అనగా ఈరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి జూనియర్ విభాగంలో, 17వ తేదీ బుధవారం సీనియర్ విభాగంలో పందేలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు పొడపాటి సుధాకర్ తెలిపారు. మొత్తం 25 కు పైగా జతల ఎడ్లు పాల్గొంటున్నాయని తెలిపారు. రాత్రి 8 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కందుకూరు నియోజకవర్గం ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంక్రాంతి సంబరాలకు హాజరుకావాలని పొడపాటి సుధాకర్ తెలిపారు.

శాఖవరంలో పేకాట స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని శాఖవరం గ్రామ శివార్లలోను భారీ పేకాట స్థావరంపై వలేటివారిపాలెం పోలీసులు దాడులు చేశారు వారి వద్ద నుండి సుమారు 1.90.000 వేలు రూపాయలునగదు తోపాటు కొందరు వ్యక్తులను పట్టుకున్నట్లు సమాచారంవారిలో గుడ్లూరు మండలానికి చెందిన అధికార పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు. 20 లక్షల పైనే అక్కడ పేకాట జరుగుతుందన్న రహస్య గూడాచారి సమాచారంతో పోలీసులు దాడులు చేసారు. అయితే చాలా మంది బడా బాబులు అక్కడి నుండితప్పించుకుని పారిపోయినట్టు తెలుస్తుంది.

పాల డెయిరీ అధ్యక్షులు మన్నెమాల శేషురెడ్డి మృతి

మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి నివాళి

గూడూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,శివకుమార్ రెడ్డి నివాళి

వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీ నేతలు కొమ్మలపూడి రాక

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలుమండలం కొమ్మలపూడి గ్రామ పాల డైరీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నేత మన్నెమాల శేషు రెడ్డి సోమవారం తెల్లవారు జామున అకాల మృతి చెందారు. ఆయన చాలా రోజులుగా అనారోగ్యంతోఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మన్నెమాల శేషు రెడ్డి కుమారుడు మన్నెమాల భాస్కర్ రెడ్డి కొమ్మలపూడి ఎంపీటీసీగా 1997 నుంచి 2002 వరకు పనిచేశారు. 1997 నుండి 2002 సం వరకు బోయిన శ్రీ లక్ష్మీ మండల అధ్యక్షులు గా ఉన్న సమయంలో మన్నెమాల భాస్కర్ రెడ్డి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులుగా కొనసాగారు. మన్నెమాల శేషు రెడ్డి తమ్ముడు మన్నెమాల శ్రీనివాసులురెడ్డి మాజీ సర్పంచ్ ప్రస్తుత కొమ్మలపూడి వైకాపా సీనియర్ నాయకులు.ఆ గ్రామ సర్పంచ్ బి వేణు. ఎంపీటీసీ గుండాల శిరీషశేషు రెడ్డి మృతికి నివాళులర్పించారు.

మాజీ మంత్రి సోమిరెడ్డి నివాళులు పరామర్శ.శేషు రెడ్డి మరణ వార్త తెలుసుకొని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంగళవారం ఉదయం కొమ్మలపూడి వచ్చారు. శేషు రెడ్డి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు ఆయన కుమారుడు రాజగోపాల్ రెడ్డి కూడా విచ్చేశారు. గూడూరు మున్సిపల్ చైర్మన్ పొనకా దేవసేనమ్మ శివ కుమార్ రెడ్డి దంపతులు శేషు రెడ్డి పార్థివ దేహానికి పూలమాలు వేసి అంజలి ఘటించారు. అలాగే గూడూరు వైకాపా నేత కోడూరు మీరా రెడ్డి.నెల్లూరు వైకాపా నేత బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి.సర్వేపల్లి హార్టికల్చర్ అధికారి స్పెషల్ ఆఫీసర్ ఎం వెంకటసుబ్బారెడ్డి శేషు రెడ్డి పార్థివ దేహానికి పూలమాలు వేసి భాస్కర్ రెడ్డిని పరామర్శిం చారు.ఆయన వెంట స్థానిక నాయకులు భక్తవత్సల రెడ్డి, ఉడతా హరి, ఉమామహేశ్వర్ రెడ్డి, పెనమల పెంచల్ రెడ్డి, రవీంద్రారెడ్డి ,తెలుగు దేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య,మాజీ కనుపూరు కాల్వ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు, మన్నెమాల ఆదినారాయణ రెడ్డి, కరియావుల మధు నాయుడు, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి.సానివెంకట రమణయ్య.సర్వేపల్లి నియోజకవర్గం శాలివాహన అధ్యక్షులు చల్లగిరి ప్రసాద్. సూరిశెట్టి నాగేశ్వరరావు.పాజెర్ల జగన్మోహన్ రెడ్డి. మేదరమెట్ల హనుమంతు నాయుడు. ఏళ్ల యానాద నాయుడు ,వెడిచర్ల వెంకట రమణారెడ్డి.చల్లగిరి చిట్టిబాబు.శివుడు రాజా గౌడు.తదితరులు పాల్గొ న్నారు.

నిష్పక్షపాత వార్తలకు ప్రతీక విశాలాంధ్ర

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నిష్పక్షపాత వార్తలకు ప్రతీక విశాలాంధ్ర దిన పత్రిక అని నెల్లూరు కార్పొరేషన్ 49వ డివిజన్ వైసిపి ఇంచార్జ్ వందవాసి రంగా అన్నారు. విశాలాంధ్ర దినపత్రిక ఆధ్వర్యంలో విడుదలైన 2024 క్యాలెండర్ ను మంగళ వారం వందవాసి రంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగా మాట్లాడుతూ స్వాతంత్రం నాటి నుంచి విశాలాంధ్ర పత్రిక అప్రతిహతంగా నడుస్తోందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడంలో విశాలాంధ్ర కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో విశాలాంధ్ర నెల్లూరు జిల్లా బ్యూరో ఇంచార్జ్ దయాశంకర్, సంతపేట అభయాంజనేయ స్వామి ఆలయం పాలకమండలి సభ్యుడు తాళ్లూరు రవికుమార్, పొర్లు కట్ట శ్రీనివాసులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కాకర్ల సురేష్‌కు తెదేపా నాయకుల ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉదయగిరి : నియోజకవర్గ పరిధి లోని వింజమూర్ మండలం బొమ్మలాచెరువు గ్రామంలో ఉన్న కాకుల చారిటబుల్ ట్రస్ట్ కార్యా లయంలో సోమవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ ను గజమాలలతో శాలవాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు కాకర్ల నియోజకవర్గంలో చేస్తున్న సేవలను కొనియాడారు ముఖ్యంగా ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు ఎంతోమందికి పెళ్లిళ్ల సందర్భంగా వధూవరులను ఆశీర్వ దించి పెళ్లికానుక అందించాలని అన్నారు అదేవిధంగా అవసరమైన కాలనీలకు వీధి దీపాలు నీటి సదుపాయం సొంత నిధులతో ఏర్పాటు చేశారని అన్నారు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం అందజేశారన్నారు నియోజకవర్గ పరిధిలో కాకర్ల సురేష్ చేస్తున్న సేవలు ఈ నాయకుడు ఇంతవరకు చేయలేదని అన్నారు నియోజకవర్గ మహిళల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించు కున్నారని పలువురు అన్నారు సంక్రాంతి సంబరాల్లో భాగంగా అనేక గ్రామాల్లో క్రికెట్ షటిల్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు ఈ కార్యక్రమంలో ముత్తుకూరు పెద్ద వెంకటయ్య గడ్డం భీమాంజనేయులు సారీ వెంకటసుబ్బయ్య ఆర్మీ నాయుడు గడ్డం అశోక్ ముత్తుకూరు సుధీర్ ట్రస్ట్ కోఆర్డినేటర్ ముత్తుకూరు సుమన్ క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

భారీ విరాళం అందజేసిన సంస్కృతి స్కూల్ యాజమాన్యం

విశాలాంధ్ర -కందుకూరు : స్వామి ఆలయం వెనక నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వాముల అన్న ప్రసాద వితరణ నూతన భవనానికి కందుకూరు పట్టణంలో శ్రీ సంస్కృతి స్కూల్ యాజమాన్యం భారీ విరాళాన్ని అందజేశారు. పొన్నలూరు మండలం ఇప్పగుంట వాస్తవ్యులు కందుకూరు పట్టణంలో గుర్రం వారి పాలెంలోని శ్రీ సంస్కృతి స్కూల్ డైరెక్టర్ కొంకా లక్ష్మీనరసింహం వారి కుమారుడు శ్రీ సంస్కృతి స్కూల్ చైర్మన్, (సి ఎం ఎస్, సి ఎ) అధినేత, కొంకా చంద్రశేఖర్ రూ. 2,00,016లు భారీ విరాళాన్ని శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే భారీ విరాళాన్ని అందజేసిన కొంకా చంద్రశేఖర్‌కు అయ్యప్ప సేవా సమితి సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు వారికి, వారి పాఠశాలకు, ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు కె ఎస్ వెంకటేశ్వర్లు,ఇస్కాల వెంకట నరసింహం, నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచు రామయ్య , దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

కుమ్మర శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్: పోతలయ్య

విశాలాంధ్ర-మనుబోలు: శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మదనాపు పోతయ్యను సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని సత్కరించిన.తిరుపతి పార్లమెంట్ సర్వేపల్లి అసెంబ్లీ కుమ్మర శాలివాహన సాధికార సమితి కన్వీనర్ చల్లగిరి వరప్రసాద్, అలాగే తిరుపతి పార్లమెంట్ కన్వీనర్ ఆముదాల తులసీదాస్ రాష్ట్ర సాధికార మెంబర్ పూన్న రవికుమార్ తదితరులు . ముందుగా రాష్ట్ర కన్వీనర్ మదనాపుపోతులయ్య సాధికార సమితి కమిటీ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ మదనాపు పోతలయ్య మాట్లాడుతూ మనందరం సమిష్టిగా 2024లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని. మన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేసుకోవాలని పేర్కొన్నారు.

20న సామాజిక సాధికార బస్సు యాత్ర

విశాలాంధ్ర-ఆత్మకూరు: వైఎస్సార్సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి జరుగుతున్న సామాజిక న్యాయం గురించి పార్టీ నిర్వహిస్తున్న సాధికార బస్సు యాత్ర 20వ తేదీ శనివారం నిర్వహించ నున్నట్లు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కార్యాలయం నుంచి మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సాధికార బస్సు యాత్ర శనివారం మధ్యాహ్నం 2 గంటలకు మున్సిపల్ పరిధి లోని టిడ్కో భవనాల వద్ద ఉన్న మైదానంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర నాయకులు పాల్గొనే ఈకార్యక్రమాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సంజీవ నగర్‌లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం సంజీవ్ నగర్ గ్రామంలో సంక్రాంత్రి సందర్భంగా స్థానిక గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలలో గెలిచిన విజేతలకు కొన్ని బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 35 సంవత్సరముల నుండి నేను చదువుకునే కాలం నుంచి ఈ గ్రామంలో ప్రతి సంవత్సరము సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వడం ఈ గ్రామము ప్రజలకు ఒక మంచి ఆనవాయితీగా వస్తుందని అదే సందర్భంలో అనేక ప్రాంతాలలో పనులు చేసుకుంటూ, ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్న కొంతమంది ఈ గ్రామ ప్రజలు ఎన్ని పనులు ఉన్నా పక్కన పెట్టుకుని గ్రామానికి వచ్చి పండగ మూడు రోజులపాటు గ్రామంలోనే ఉంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కలిసి మెలిసి గడపడం గ్రామ ప్రజలందరికీ చాలా ఆనందదాయకము ఉంటుందని అన్నారు అదేవిధంగా సంక్రాంతి ఆటల పోటీలు జరపడానికి ముఖ్యమైన ఉద్దేశము చదువుకునే విద్యార్థులు మరియు యువత చెడు మార్గాల నుంచి దూరం చేయడానికి ఇది ఒక మంచి అవకాశం ఆనవాయితీగా వస్తూ ఉన్నదని ఆయన గ్రామ ప్రజలను కొనియాడాడు రాబోయే తరాల వారు కూడా ఈ మంచి ఆనవాయితీను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రములో గ్రామ పంచాయతీ బోర్డు మెంబర్లు గుంజి శ్రీకాంత్ అతిథులు తురక రమేష్ దలవాయి మాలాద్రి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలు నిర్వహణ కమిటీ కన్వీనర్ బెల్లంకొండ రమేష్ కమిటీ సభ్యులు గుంజి వేణు, బెల్లంకొండ శేషులు, బెల్లంకొండ నాగరాజు, బాబు ఇతరులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా తెప్పోత్సవం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడులో వేంచేసిఉన్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామీ వారి ధనుర్మాస బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి తెప్పోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. ఊరి మధ్యలో ఉన్న స్వామి వారి పుష్కరిణిలో ఉభయ దేవరులతో స్వామి పుష్ప వాహనంపై తొమ్మిది పర్యాయాలు విహరిస్తూ చిరుమందహసంతో భక్తులకు కనువిందు చేశారు అక్కడకు చేరుకున్న మండల నలుమూలలకు చెందిన భక్తులు మొక్కులు చెల్లించు కున్నారు. గోవిందా గోవిందా నామ సంకీర్తనలో పరిసర ప్రాంతాలు హెూరెత్తించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కందుకూరు సి ఐ ఆధ్వర్యంలో ఉలవపాడు ఎస్ ఐ బాజిరెడ్డి, సుమారు 30 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని ఆలయ నిర్వహణ అధికారి ప్రసాద్ పర్యవేక్షణలో భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని ముందస్తూ చర్యలు చేపట్టారు.

రేపు ఎన్టీఆర్ వర్ధంతినీ విజయవంతం చేయండి తెదేపా

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి జరుగునని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చింతల బోయిన బయన్న మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఘనంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి జరుగునన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్ పార్టీ పరిశీలకులు వికాస్ హరికృష్ణ ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరుగునని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన, ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలుపాల్గొని కోరారు.

తోడేరులో సంక్రాంతి పండుగ సందడి

మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల వైకాపా నేతలు సోమవారం ఉదయం పొదలకూరు మండలం తోడేరు స్వగ్రామం వెళ్లి రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పడంలో నిమగ్నమయ్యారు. మనుబోలు వైకాపా కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి నేతృత్వంలో ఇటు మనుబోలు అటు వివిధ గ్రామాల నుండి నాయకులుపోటా పోటీగా వెళ్లి మంత్రిని కలవడం విశేషం.ఈ సందర్భంగా మంత్రికి స్వయంగా ఒక్కొక్కరు పర్సనల్గా బొకేఇచ్చి శుభాకాంక్షలు చెప్పడం కనిపించింది.అలాగే మంత్రి శ్రీకాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రతి నాయకుడు కార్యకర్త తో ముచ్చటించిఫోటో దిగారు. వైకాపా కన్వీనర్ బొమ్మిరెడ్డి హరి గోపాల్ రెడ్డి. ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి. రెడ్డి సంఘ ఉపాధ్యక్షులు వైకాపా యువ నేత ముంగర రవీందర్ రెడ్డి. నెట్ కాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్. పిడూరు వైకాపా సీనియర్ నాయకులు మన్నెమాల సాయి మోహన్ రెడ్డి.మనుబోలు వైకాపా నేతలు బొమ్మిరెడ్డి మధురెడ్డి ,సూరపనేని కిషోర్ నాయుడు. రామసుబ్బారెడ్డి.వైకాపా అధికార ప్రతినిధిదాసరి మహేంద్ర వర్మ.కోసూరు కోటేశ్వరగౌడ్.చలగల దయాకర్, చల్లా నవకోటి. మన్నూరు పెంచలయ్య.మస్తాన్. అక్కంపేట, నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి. స్కూల్ కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాస్ రెడ్డి. ఉప సర్పంచ్ పూండ్ల శ్రీహరి రెడ్డి. పెనమల్లి రామకృష్ణారెడ్డి వెంకన్నపాలెం వైకాపా నాయకులు అడపాల శివకుమార్ రెడ్డి. వాసిరెడ్డి రామిరెడ్డి ,ఆవుల మనోహర్ రెడ్డి.తోడేరు వెళ్లి మంత్రికి శుభాకాంక్షలు చెప్పిన వారిలో ఉన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతికి తరలిరండి..ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం కందుకూరులో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. 18వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం మొదలవుతుందని చెప్పారు. ముందుగా పామూరు బస్టాండ్ వద్దనున్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం అక్కడినుంచి ర్యాలీగా వెంగమాంబ కళ్యాణ మండపం చేరుకొని బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్వర్గీయ ఎన్టీఆర్ అభిమానులు, నియోజకవర్గ ప్రజలు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. 17వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు వలేటివారిపాలెం మండలంలోని పోకూరులో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని, ఉమ్మడి ప్రకాశం జిల్లా సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఇన్చార్జులు హాజరవుతారని నాగేశ్వరరావు తెలిపారు.దివి శివరాం మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా ఎన్టీఆర్ వర్ధంతికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మండల పార్టీల అధ్యక్షులు, గ్రామాల్లోని సీనియర్ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎక్కువమంది హాజరయ్యేలా చూడాలని కోరారు. పార్టీ నాయకురాలు ఉన్నం నళినీదేవి మాట్లాడుతూ యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని, ఆయన వర్ధంతిని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డేళ్ల రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు చిత్తారి మల్లికార్జున, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనుమ పండుగ పూజలు అన్నదానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :కనుమ పండుగ సందర్భంగా మంగళవారం సిఆర్‌పి డంకలో వేం చేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానంలో అమ్మ వారికి విశేష అభిషేక సహస్రనామ అర్చనలు పుష్పాభిషేకం ఘనంగానిర్వహించారు. తదుపరి ఆ ప్రాంత ప్రజలకు ఆలయ వంశపారం పర్య ధర్మకర్త పిటిజగన్నాథం పద్మజ దంపతులచే అన్నదాన కార్యక్రమంజరిగింది.ఈ సందర్భంగా పిటి జగన్నాథం మాట్లాడుతూ ఈ బస్తీ వాసుల కోసం తమతండ్రి పిటి శ్రీనివాసన్ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నిర్మించి వార్షిక పండుగ సందర్భంగా పూజలు నిర్వహిస్తూ ఆ బాధ్యతను తమకు అప్పగించారని అవి కొనసాగిస్తున్నామన్నారు.

లింగసముద్రంలో సమయపాలన తెలిపే పట్టిక ఎక్కడ

ప్రయాణికుల ఇబ్బందులు వర్ణాణాతీతం

విశాలాంధ్ర-లింగసముద్రం :మండల కేంద్రం లింగసముద్రంలో బస్టాండ్ ప్రాంతంలో బస్సు సర్వీసుల సమయపాలన తెలిపే పట్టిక అక్కడని ప్రయాణికులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండల కేంద్రంలోని బస్టాండు నుండి కొండాపురం మొగిలిచర్ల కలిగిరి ఇతర గ్రామాలకు బస్సు సర్వీసులో నిత్యం ప్రయాణికులను చేరవేస్తాయి ఈ నేపథ్యంలో కనీసం ఏ సమయానికి ఏ బస్సు సర్వీసు వస్తుందా తెలిపే వివరాలు లేకపోవడంతో ప్రయాణికులు ముఖ్యంగా చిరు వ్యాపారులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఇప్పటికైనా కందుకూరు ఆర్టీసీ అధికారులు బస్ సర్వీసుల సమయపాలన వివరాలు అందించే విధంగా పట్టిక ఏర్పాటు చేయాలని ప్రయాణికులు ప్రాధేయపడుతున్నారు.

వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించిన వీపీఆర్ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యసభ సభ్యులుజిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇంట సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బసవన్నలను సాంప్రదాయబద్దంగా పూజించారు.అనంతరంఆశీర్వాదాలు స్వీకరించారుకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతి సేవ సంస్థ నెహ్రూ యువ కేంద్రంచే సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర -మనుబోలు :మనుబోలు మండలంలోని పిడూరు సీతారాంపురం గిరిజన కాలనీలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు శాంతి సేవా సంస్థ నెహ్రూ యువ కేంద్ర సంయుక్తంగా నిర్వహించారు. ఈ బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య విచ్చేసి మహిళలకు బహుమతులు అందజేశారు.ఇలాంటి ముగ్గులు పోటీలు పెట్టిన ఆనందను వెంకటసుబ్బయ్య అభినందించారు. ఈ ముగ్గుల పోటీలో మూగ యువతిని గమనించి వెంకటసుబ్బయ్య వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం చేయడంపట్ల పలువురు ఆయనను అభినందించారు అలాగే ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన నెల్లూరు విజయ హాస్పిటల్ నర్స్ ప్రవీణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు మహిళల పట్ల అభిమానం గౌరవంతో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా శాంతి సేవా సంస్థ నెహ్రూ కేంద్రాలను ఆమె అభినందించారు.శాంతి సేవా సంస్థ అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ సంక్రాంతికి సీతాపురం గిరిజన కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. శాంతి సేవా సంస్థ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించామని చెప్పారు. ఏటా పోలియో కార్య క్రమం. వికలాంగులకు సేవ. అనాధలకు ఆదరణ. పేదలకు దుస్తుల పంపిణీ అన్నదానం వంటి కార్యక్రమాలు చేసినట్లు ఆనంద్ వివరించారు. ఈ ప్రయత్నంలో మకర సంక్రాంతి పునస్కరించుకుని ఇక్కడ రంగవల్లులు పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినవెం కటసుబ్బయ్యకు ప్రవీణ్మకి ఆయన ధన్యవాదాలు చెప్పారు.ఈ కార్యక్రమంలో సంక్రాంతి ముగ్గుల పోటీలో బహుమతుల సాధించిన మహిళలకు బాలికలకు ఎంపీటీసీ గుమ్మడి వెంకటసుబ్బయ్య. ప్రవీణ మహిళా పోలీస్ సునీతచేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ టీచర్ వెంకటేశ్వర్లు. కోటి రమేష్.పద్మ రమేష్ దంపతులుపాల్గొన్నారు.